# ఈజ్ ఈక్వల్ టూ

— మొగలి రమాదేవి

పేపరు చదువుతున్న సూర్యం "ఛీ వెధవలు" అనుకున్నాడు చిరాగ్గా. ఏడు గంటలు కొట్టిన పేపరు యింకా పూర్తయ్యి చావలేదు. ఏదో సెలవు రోజు కదా కాస్త తీరిగ్గా చదువుదామంటే ప్రాణాలు తోడేస్తున్నారు.

"అమ్మా.... అన్నం పెట్టించండమ్మా" అనొకడు. "భిక్షాందేహీ" అనొకడు.

"అన్నపూర్ణ తల్లీ కరుణించు" అనొహాదూను. ఆ అన్నపూర్ణ తల్లి కష్టపడి సంపాదించిన వాడినే కరుణించటంలేదు ఈరోజుల్లో. కాలేజీకి వెళ్ళినపుడు పోతులా వున్నవాడు బయటికొచ్చేసరికి పీనుగులా తయారవుతున్నాడు. దాన్నయినా కొంతగా తినేదుస్తుంటే. మేమున్నా మంటూ వీళ్ళొకళ్ళు. నిన్న మొన్నటిదాకా వీళ్ళ బాధకి తట్టుకోలేక "ఆ విశ్వం"గాడింటికి పోయి తలదాచుకున్నాను. మళ్ళీ తెల్లారిందికి" అనుకున్నాడు వీధిలో కేకవిని. ఇంటి దగ్గరుండి అలవాటు చేసిందో ఏమోగాని వీళ్ళు దుంపతెగ......"

"అమ్మా వంటయిందాండీ" (ఓరి సన్యాసి పీనుగా, ఇందాక పేడ వదిలించుకుందామని వంటవ్వలేదంటే, మళ్ళీ వంటయిందా అని వచ్చావా) "అయ్యిందిరా. అయ్యింది, ఏం, పేపర్ మిక్స్ అరేంజ్ చెయ్యమన్నావా? మీ అబ్బ తాతగారిల్లులా అడుగుతున్నావ్" అన్నాడు కోపంగా. "ఆరెంజ్ గట్రా అవసరం లేదండి. కూంత అన్నం పెట్టించండి పోతాను."

"నీకు ఆరెంజ్, లెమన్‌యిస్తామని ఎవరన్నార్రా అడ్డ గాడిదా" (ఇదంతా నాఖర్మ అదనమైన గున్న యేనుగులకే వెయ్యకేఅంతే వినదు, తానే పెద్ద ధర్మదాత, అపర అన్నపూర్ణ. అలనాటి డొక్కా సీతమ్మ అయినట్టు. నా మెడకాయ మీద తలకాయ ఎగురుతోంది. ఇటువీళ్ళని వదిలించుకుందుకు)"

"కాళ్ళు పీకుతున్నాయమ్మా"

"(కాళ్ళు పీకుతుంటే పరుగెత్తావా పీక్కో వెధవా) ఇంటమ్మలేదు. పుట్టింటికెళ్ళింది. యిమ్ముళ్ళా తయారయ్యావ్. పక్కింటికెళ్ళు పో."

"ఆ యమ్మ పక్కింటి కెళ్ళమంటేనే ఈడకొచ్చినానండి"

"ఏయమ్మంది. ఇక్కడేమన్నా దాచి పెట్టిందేమిటి. వచ్చిన వెధవ లందరికీ సంతర్పణ చెయ్యడానికి (తనన్న మాట గుర్తు లేదాక్షణంలో)

"మీరూ అట్టాగే అన్నారుగండా. పక్కింటి కె...."

("పప్పి వెలక్కాయ గిరికేయి కొట్టినట్టయింది సూర్యానికి) నోమయూనుకొని అక్కతలకు తగలుతు. పెదలాయర్‌లాగ "లా" పాయింట్స్ వేస్తున్నావ్?" అన్నాడు దెబ్బతిన్న త్రాచులా.

"ఇంతదాకా నిలబెట్టినాక అలా పొమ్మంటం న్యాయంగా వుందా బాబూ" అన్నాడు దీనంగా.

"నీ న్యాయంసల్లపూసవ్వా. జీడిపాకంలా సాగుతున్నావ్. దుక్కలాగున్నావ్. పని చేసుకోరాదూ. ఇంద. పో మళ్ళీ నాలుగు రోజులదాకా రాకు" అన్నాడు. పది పైసలు చేతిలో వేస్తూ.

"అప్పుడు అమ్మగారొస్తారాండీ?"

"ఏం మళ్ళీ దయచేస్తావా? అన్నాడు అసహనంగా చేతులు జేబులోకి దూరుస్తూ.

"నాదయెప్పుడూ వుంటదండి. మీరు సల్లగా వుంటే."

గతుక్కుమన్నాడు సూర్యం. "మేం చల్లగా వుండక్ఖర్లేదు. నీ దయక్ఖర్లేదు."

"ఎల్లొస్తాను బాబూ." అంటూ కదలిపోయాడు. పోరాటంలో జయించిన సైనికుడిలా.

"వెధవగాని మళ్ళీ రాకు" అన్నాడు కసిగా. వాడికి వినిపించినట్టులేదు. వెళ్ళిపోయాడు. లోపలికి వెళ్ళి కూర్చున్నాడేకాని పేపరు చదవబుద్ధి కాలేదు, సూర్యానికి. "ఇంతసేపూ నిలబెట్టినాక అలా పొమ్మంటం న్యాయంగా వుందా" ఒకే మాటే.... ఇలాంటి మాటే... ఇదే మాట.... అపుడు. ఆ రోజు.

ఎలక్షన్లు జోరుగా సాగుతున్నాయి. కాబోయే అధికారి (పేరు అవసరం లేదు)

"ఏమోయ్ సూర్యం. నీ ఓటు నాకే సుమా. అన్నాడు చేతులు పట్టుకుంటూ. నా చేతికేదో తగిలి పట్టయ్యింది. తీసి చూద్దునా అవి నవ్వురోటు. కాని ఎర్రగా కనిపించిందా క్షణంలో నాకు. వెంటనే దాన్ని వదిలేసి చేతులు వెనక్కి లాక్కున్నాను.

"అవసరం లేదు సార్. అలాంటి వాణ్ణి కాను. ఆ సీటుకి తగిన వారెవరో నాకు బాగా తెలుసు. ఎప్పటికీ నా ఓటు వారికేవెళ్ళిరండి"

"అమ్మమ్మమ్మ. అలా అనబోకు. నేనే ఎలక్షన్లలో గెలిచానంటే ప్రజల కోరికలన్నీ నా చేతి మీదుగా జరిగి తీరాల్సిందే. నా సంగతి తెలీదేమో వాదం చేస్తాడు. వాడి మొహం (ఎగెనెస్ట్ వాడు) ఎప్పుడన్నా గెలిచాడా ఏమన్నానా? (చుట్టూ చూస్తూ) ఒక్క ఖర్చేమిటి? నీ యింటి దగ్గర మురికి కంపు కొడుతూంది. ఆనక బాగుచేయించి ఇసకా అదీ పోయిస్తాను. మా మనుషుల్ని పంపించి."

"హాఁ: పరవాలేదండి. అది ఏడేళ్ళ నుంచి మా కలవాటయి పోయింది."

"అలాక్కాదు. ప్రజలంతా సుఖంగా బతకాలని కోరుకునే వాణ్ణి, అలాంటి వాణ్ణి.....యిలాంటి వాణ్ణి అని చెప్పిరిచ్చేసి వస్తానోయ్ సూర్యం, నీ ఓటు మాలో జమే కదూ."

"మీరెన్ని చెప్పినా నామాట ఒక్కటే నా ఓటు తగ్గ వారికే. వెళ్ళిరండి."

"ఇంతసేపూ నిలబెట్టిం తర్వాత అల్లా వెళ్ళమనటం న్యాయంగా వుందా" అన్నాడు దీనంగా, అదే చూపు. అదేఅభ్యర్థనాభావం. భగవాన్! ఎంత దిగజారిపోయిందీ దేశం కూటికోసం ఒకరు. ఓటుకోసం ఒకరు.